'శిలాఫలకాలు మార్చాలనుకోవడం హేయనీయం'

హుజూరాబాద్‌టౌన్, జనవరి 20: కేసీఆర్ ప్రభుత్వం గ్రామాల్లో కొత్త సచివాలయాలు నిర్మించగా, వాటిని ప్రస్తుత సర్పంచుల హయాంలోనే ప్రారంభించేందుకు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అభ్యంతరమేమిటని ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొలిపాక సమ్మయ్యముదిరాజ్ ప్రశ్నించారు. శనివారం హుజూరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం మారినంత మాత్రాన శిలాఫలకాలు మార్చాలనుకోవడం హేయనీయమన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి కలెక్టర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి సర్పంచుల పదవీ కాలం ముగిసేలోగా కన్నూర్, ఇతర పంచాయతీ భవనాలను ప్రారంభించాలని కోరారు. లేదంటే కౌశిక్‌రెడ్డి నాయకత్వంలో కన్నూర్ ప్రజల సహకారంతో పంచాయతీ భవన ప్రారంభం తప్పదని సమ్మయ్య స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మైనార్టీ విభాగం పట్టణాధ్యక్షుడు ఎండీఇసాక్, నాయకులు ఉన్నారు.

విద్యార్థుల మానవహారం

కమాన్‌చౌరస్తా, జనవరి 20: జిల్లా కేంద్రంలోని జాన్సన్ కోరా పాఠశాల విద్యార్థులు శ్రీరాం ఆకృతిలో కూర్చొని భక్తిని చాటుకున్నారు. విద్యార్థులను చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ, సంతోష్ రెడ్డి అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All
EDUCATION
★ Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
నమస్తే తెలంగాణ
4 లైన్లకు 200/-
50/- అదనపు లైన్
3+1 ఫ్రీ ఆఫర్
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

గర్భిణుల వివరాలు నమోదు చేయాలి

- కలెక్టర్ పమేలా సత్పతి
- వైద్యాధికారులతో సమీక్ష

ఓటరు నమోదు గురించి బీఎల్‌వోలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ పమేలా సత్పతి

విద్యానగర్, జనవరి 20: జిల్లాలో గర్భిణుల వివరాల నమోదు వందశాతం చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఆమె వైద్యశాఖ అధికారులతో గర్భిణుల వివరాల నమోదు, ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణుల వివరాలు గర్భం దాల్చిన మొదటి మూడు నెలల్లో నమోదు చేయాలని, ప్రతి గర్భిణి ప్రభుత్వ దవాఖానలో సాధారణ ప్రసవం జరిగేలా ప్రోత్సహించాలన్నారు. ఐరన్ ఫోలిక్ మాత్రలు వేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష చేయాలని ఆదేశించారు. అదనపు పరీక్షలకు జిల్లా ప్రధాన దవాఖానకు పంపించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి లలితా దేవి, డిప్యూటీ వైద్యాధికారి జువేరియా, డీటీసీవో రవీందర్ రెడ్డి, డీఐవో సుజాత, డాక్టర్లు, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల సందర్శన

కలెక్టరేట్, జనవరి 20: నగరంలోని అల్ఫోర్స్, శ్రీచైతన్య విద్యా సంస్థలతో పాటు పలు చోట్ల ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఓటరు నమోదులో బూత్ స్థాయి అధికారులు పాటిస్తున్న నిబంధనలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఆర్డీవో మహేశ్వర్, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ స్వరూపారాణి, అర్బన్ తహసీల్దార్ రమేశ్, బీఎల్‌వోలు, తదితరులున్నారు.

జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించాలి

ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో అధికారులను ఆదేశించారు. 'నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్' నినాదంతో ప్రతి ఒక్కరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. పోస్టర్లు, బ్యానర్ల రూపంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. యువత, సీనియర్ సిటిజన్లకు ఓటరు దినోత్సవ ఆవశ్యకతను తెలియజేయాలని, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, థర్డ్‌జెండర్లు, అట్టడుగు వర్గాల వారిని ప్రోత్సహించాలని స్పష్టం చేశారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంగుల, పెరిక సంఘం నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

కార్పొరేషన్/తెలంగాణచౌక్, జనవరి 20: జిల్లా పెరిక (పురగిరి క్షత్రియ) సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను శనివారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గాండ్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బస్వ వెంకన్న, నాయకులు అర్జున్‌రావు, వెంకటయ్య, మల్లయ్య, నాగయ్య, వేణుగోపాల్, అరుణ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

తిమ్మాపూర్ రూరల్, జనవరి 20: మండలంలోని నల్లగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద పెరిక సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను సంఘం జిల్లా అధ్యక్షుడు గాండ్ల చంద్రశేఖర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వ వెంకన్న, జిల్లా కార్యదర్శి గోళ్ల బానేష్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మార్త వేణుగోపాల్, రాష్ట్ర నాయకుడు గాండ్ల శ్రీనివాస్, తిమ్మాపూర్ మండలాధ్యక్షుడు పాలేటి కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి మీసరాజు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణకు కృషి చేయాలి

గన్నేరువరం, జనవరి20: బాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ లింగాల మల్లారెడ్డి సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వివిధ శాఖల అధికారులు, బాలల పరిరక్షణ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాల్యవివాహాలు, డ్రాపౌట్స్, దత్తత, భిక్షాటన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, అనాథ పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులపై దృష్టి సారించాలన్నారు. గ్రామాల వారీగా అలాంటి వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో సబిత, తహసీల్దార్ భిక్షపతి, ఎంపీడీవో స్వాతి, ఎస్ఐ నరసింహారావు, వైద్యాధికారి ఉపేందర్, ఏఎల్‌వో నజీర్ అహ్మద్, కమిటీ సభ్యులు అనుసర్, సాయికిరణ్, రమేశ్, ప్రియాంక, పుష్పలత, సూపర్‌వైజర్ ఇస్రత్ సుల్తానా, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

గన్నేరువరం, జనవరి 20: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. గన్నేరువరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బుర్ర విష్ణువర్ధన్ అండర్-14 ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కాగా, శనివారం ఎమ్మెల్యే అభినందించి, శాలువాతో సన్మానించారు.

గాలన్నకు ప్రముఖుల నివాళి

సైదాపూర్/ గంగాధర, జనవరి20: చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ భర్త గాలన్న శుక్రవారం మృతిచెందగా, శనివారం ఆయన స్వగ్రామం వెంకటేశ్వర్లపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. అంతకుముందు భౌతికకాయాన్ని ప్రముఖులు సందర్శించి, నివాళులర్పించారు. ఇందులో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, మాజీ జడ్పీటీసీలు బెదరకోట రవీందర్, సర్పంచ్ బొడిగ పద్మజాకొమురయ్య, ఎంపీటీసీ బద్దిపడిగ అనితారవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య, గంగాధర జడ్పీటీసీ పుల్కం అనురాధ-నర్సయ్య, నాయకులు బండపల్లి యాదగిరి, వీర్ల నర్సింగరావు, పుల్కం గంగన్న, కర్ర విద్యాసాగర్ రెడ్డి, సత్తు కనకయ్య, గంగాధర శంకర్, గుజ్జుల బాపురెడ్డి, గడ్డం అంజయ్య, వేముల భాస్కర్, బెజ్జంకి కల్యాణ్, తడగొండ హనుమంతు, తడగొండ నర్సింగ్ బాబు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

చిగురుమామిడి, జనవరి 20: విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలని, వ్యసనాలకు దూరంగా ఉండాలని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్ సూచించారు. శనివారం చిన్నముల్కనూర్‌లోని మోడల్ స్కూల్‌లో వివిధ అంశాలపై నిర్వహించిన అవగాహన సమావేశానికి ఆయన హాజరయ్యారు. మత్తు పదార్థాలు, స్మార్ట్ ఫోన్ వినియోగంతో కలిగే అనర్థాలను వివరించారు. ఇక్కడ ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజశ్రీ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ మంగ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ

రామడుగు (చొప్పదండి), జనవరి 20: విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు చెప్పిన మంచి మార్గాలను అనుసరించి ఉన్నత స్థానాలకు ఎదగాలని కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ సూచించారు. శనివారం రామడుగు మండలం గుండి గ్రామంలో న్యాయవాది గుమ్మడి ప్రశాంత్, అక్షర హైస్కూల్ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాన న్యాయమూర్తి హాజరై మాట్లాడారు. చిన్న వయసులోనే లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. కరీంనగర్ న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేశ్ మాట్లాడుతూ, న్యాయసేవ అధికార సంస్థ సేవలను గ్రామీణులు వినియోగించుకోవాలని సూచించారు. నూతన చట్టాల గురించి వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన అన్ని పాఠశాలల విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో చొప్పదండి సీఐ రవీందర్, రామడుగు ఎస్ఐ నేరెళ్ల రమేశ్ గౌడ్, సర్పంచ్ మానస- ప్రవీణ్, కరీంనగర్ న్యాయవాదులతోపాటు అల్ఫోర్స్, శ్రీ ప్రగతి, జడ్పీహెచ్ఎస్ గుండి, గోపాలరావుపేట ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిద్దాం

- నియోజకవర్గ రివ్యూ మీటింగ్‌లో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్‌టౌన్, జనవరి20: కలిసికట్టుగా పనిచేసి హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రభుత్వ విభాగాల అధికారులు, ఉద్యోగులకు సూచించారు. శనివారం హుజూరాబాద్‌లోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి మొదటి రివ్యూ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని విభాగాల్లో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అధికారిక కార్యక్రమంలోనైనా ప్రొటోకాల్ తప్పని సరిగా పాటించాలని, మంత్రులు, ఉన్నతాధికారుల ఒత్తిడికి తలొగ్గితే తర్వాత ఇబ్బందులు పడేది స్థానిక అధికారులేనని స్పష్టం చేశారు. అలాగే పట్టణంలోని తన నివాసంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణంలో సోమవారం ఉదయం 9 గంటలకు అంబేద్కర్ చౌరస్తాలో శ్రీరాముడి కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఆర్డీవో ఎస్ రాజు, తహసీల్దార్ కే విజయ్‌కుమార్, కమిషనర్లు సమ్మయ్య, శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు, ఏడీఏ సునీతతో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

శ్రీరాం ఆకృతిలో విద్యార్థులు

కొత్తపల్లి, జనవరి 20: అయోధ్యలో ఈనెల 22న బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నగరంలోని మానేరు విద్యాసంస్థల విద్యార్థులు శనివారం శ్రీరాం ఆకృతిలో కూర్చొని అబ్బురపరిచారు. ఈ సందర్భంగా మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ, శ్రీరాముడి గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థి ప్రతిభ

కమాన్‌చౌరస్తా, జనవరి 20: జిల్లా కేంద్రంలోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ విద్యార్థి కారుణ్య రూపొందించిన చంద్రయాన-3 ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయి విజ్ఞానమేళాకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ సీహెచ్ శ్రీనివాస రావు, అకాడమిక్ డైరెక్టర్ సీహెచ్ నీలిమ తెలిపారు. కాగా, కారుణ్య, మెంటర్లు హరిప్రశాంత్ కుమార్, దాసరి వనితను శ్రీనివాసరావు, నీలిమ అభినందించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ కుమారస్వామి, హెచ్ఎం ధనలక్ష్మి, తదితరులున్నారు.

గ్రామీణాభివృద్ధిపై అధ్యయనం

గంగాధర, జనవరి 20 : మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ శిక్షణ అధికారులు పర్మేంద్రసింగ్, హరిలాల్ యాదవ్, మదన్‌లాల్ బెనివాల్, సిద్‌బుద్దిన్‌సింగ్, అనిరుధ్‌సోది తమ శిక్షణలో భాగంగా శనివారం మధురానగర్ గ్రామానికి వచ్చారు. కాగా, వీరికి ఎంపీడీవో ఎన్ఆర్ మల్హోత్ర, సర్పంచ్ వేముల లావణ్యాఅంజి స్వాగతం పలికి, సన్మానించారు. శిక్షణ అధికారులు ఐదు రోజుల పాటు గ్రామంలో ఉండి గ్రామీణాభివృద్ధిపై అధ్యయనం చేస్తారని ఎంపీడీవో తెలిపారు. వీరికి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వసతి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇక్కడ ఎంపీవో జనార్దన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు ఉన్నారు.

అయోధ్య అక్షింతల వితరణ

కమాన్‌చౌరస్తా, జనవరి 20: జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం అయోధ్య రామ జన్మ భూమి తీర్థ ట్రస్ట్ పూజిత అక్షింతల వితరణ కార్యక్రమాన్ని జిల్లా కారాగారంలోని జైలు అధికారులు, సిబ్బందితో పాటు ఖైదీలకు, పోలీస్ క్వార్టర్స్‌లోని పోలీస్ అధికారులు, సిబ్బంది ఇంటింటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వీహెచ్‌పీ, గోరక్ష ప్రముఖ విభాగ్ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, జిల్లా జైలు పర్యవేక్షణాధికారి సమ్మయ్య, జైలర్లు శ్రీనివాస్, రమేశ్, డిప్యూటీ జైలర్లు శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రమేశ్, వీహెచ్‌పీ కార్యకర్తలు రాధాకృష్ణ, జగదీష్, రమేశ్, సుమంత్ రెడ్డి, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఉపాధ్యాయుల భరోసా

చిగురుమామిడి, జనవరి 20: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని దూల వైష్ణవి తండ్రి కొమురయ్య ఇటీవల మృతి చెందగా, శనివారం బాధిత కుటుంబాన్ని అధ్యాపకులు పరామర్శించారు. రూ.7 వేలు ఆర్థిక సాయం అందించారు. సహచర విద్యార్థులు కలిసి 25కిలోల బియ్యం వితరణ చేశారు. ఇక్కడ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, అధ్యాపకులు జనార్దన్, మహేందర్, కృష్ణమోహన్, అనిత, మమత, స్వరూపారాణి, కవిత, రవి కుమార్, గోవర్ధన్ రెడ్డి ఉన్నారు.

'కాంగ్రెస్ నేత నుంచి రక్షణ కల్పించాలి'

కలెక్టరేట్, జనవరి 20: కాంగ్రెస్ నాయకుడు, బొమ్మకల్ సర్పంచ్ పురుమల్ల శ్రీనివాస్ నుంచి తమకు రక్షణ కల్పించాలని పలువురు బాధితులు శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట బాధితులు తోట కిరణ్, నాయిని భరత్ విలేకరులతో మాట్లాడారు. పైవేటు వ్యక్తుల భూమితో పాటు ప్రభుత్వ భూమి కూడా కబ్జా చేసి, రికార్డుల్లో తన పేరు నమోదు చేసుకున్నాడని ఆరోపించారు. నగరంతో పాటు బొమ్మకల్ పరిసరాల్లో సుమారు 50 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్లాట్లుగా మార్చి విక్రయించాడని పేర్కొన్నారు.

నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా

ముకరంపుర, జనవరి 20: నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరాకు క్షేత్ర స్థాయిలో సిబ్బంది కృషి చేయాలని కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ వీ గంగాధర్ ఆదేశించారు. కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో శనివారం గంగాధర సబ్ డివిజన్‌లో పని చేస్తున్న క్షేత్ర స్థాయి సిబ్బంది, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ట్రాన్స్ ఫార్మర్ కాలిపోతే వెంటనే కొత్తవి బిగించాలని సూచించారు. విద్యుత్ బిల్లుల బకాయిల వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలని, పాడైన మీటర్లు గుర్తించి కొత్తవి బిగించాలని, సబ్ స్టేషన్లు, లైన్లు, 33కేవీ, 11కేవీ లైన్ల మెయింటనెన్స్ ఈ నెలలోనే నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో డీఈ తిరుపతి, ఏడీఈ సత్యనారాయణ, ఏఈ లు, సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి

రాంనగర్, జనవరి 20: ఆర్థిక నేరాలపై దృష్టి సారించడంతోపాటు పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని సీపీ అభిషేక్ మహంతి పోలీస్ అధికారులను ఆదేశించారు. హుజూరాబాద్‌లోని ఏసీపీ కార్యాలయంలో శనివారం ఆయన హుజూరాబాద్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలో పోలీసు స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు, వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో గల కేసుల కారణాలు తెలుసుకుని, త్వరగా దర్యాప్తు చేసి ముగించాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోలు పిటిషన్ మేనేజ్‌మెంట్ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యం నమోదయ్యే క్రిమినల్ కేసులతో పాటు ఆర్థిక నేరాలు, భూతగాదాలు, నకిలీ పత్రాలు సృష్టించి భూ ఆక్రమణ చేసినట్లు వచ్చే ఫిర్యాదులు, హిస్టరీ షీటర్లు, రౌడీషీటర్లపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచాలన్నారు. ఏసీపీలు లక్కిరెడ్డి జీవన్ రెడ్డి, విజయ్ కుమార్, ఇన్‌స్పెక్టర్లు రమేశ్ , రమేశ్, కిశోర్, సంతోష్ కుమార్, ఎస్ఐలు వంశీకృష్ణ, రాజ్ కుమార్, ఆరోగ్యం, లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

'1998 క్వాలిఫైడ్‌లకు ప్రభుత్వం ఉద్యోగాలివ్వాలి'

శంకరపట్నం, జనవరి 20: 1998 డీఎస్సీలో ఇంటర్వ్యూలకు హాజరైన క్వాలిఫైడ్ టీచర్లకు ఉద్యోగాలు కల్పించాలని 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ యూనియన్ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం పలువురు యూనియన్ రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కరీంనగర్‌లోని నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లి 1998 క్వాలిఫైడ్లకు న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఇక్కడ సంఘం రాష్ట్ర నాయకులు పిట్టల సంజీవ్, మహమూద్, కళాధర్, చారి, తదితరులు ఉన్నారు.

వెలిచాలలో హైమాస్ట్ లైట్లు ప్రారంభం

రామడుగు (చొప్పదండి), జనవరి 20: వెలిచాల గ్రామంలోని స్వామి వివేకానంద విగ్రహం, శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, పెద్దమ్మ తల్లి ఆలయం, సారలమ్మ గుడి వద్ద హైమాస్ట్ ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను శనివారం గ్రామ సర్పంచ్ వీర్ల సరోజన-ప్రభాకర్‌రావు ప్రారంభించారు. ఉప సర్పంచ్ పూదరి వెంకటేశ్, వార్డు సభ్యులు వంగా రమన్, మీసా వెంకటేశం, బండపెల్లి శ్రీ కృష్ణ, ఉప్పు చిలకమ్మ, మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్ రావు, ఆర్బీఎస్ జిల్లా సభ్యుడు వీర్ల సంజీవరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండన్నపల్లి ఉపసర్పంచ్‌కు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

గంగాధర, జనవరి 20: నాలుగు రోజుల క్రితం దుండగుల దాడిలో గాయాలపాలైన కొండన్నపల్లి ఉప సర్పంచ్ నిమ్మనవేని ప్రభాకర్ దవాఖానలో చికిత్స పొంది ఇంటికి రాగా, శనివారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. ఇక్కడ సర్పంచ్ వేముల దామోదర్, నాయకులు ఉప్పుల గంగాధర్, సురేందర్, నగేశ్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వీణవంక, జనవరి 20: మండల కేంద్రానికి చెందిన రెడ్డిమల్ల నాగమ్మ ఇటీవల మృతి చెందగా, శనివారం బాధిత కుటుంబానికి మాల సంఘం నాయకులు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేసి, భరోసా కల్పించారు. ఇక్కడ మాల సంఘం గ్రామాధ్యక్షుడు వోరె రవీందర్, ఉపసర్పంచ్ వోరెం భానుచందర్, ఉపాధ్యక్షుడు భోగం శ్రీజన్, ప్రధానకార్యదర్శి వోరె సురేశ్, కోశాధికారి రెడ్డిమల్ల రమేశ్, గౌరవ సలహాదారు సాగర్, నాయకుడు అభిషేక్, మీడియా కన్వీనర్, కడబంద ప్రవీణ్‌కుమార్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు మాదాసి సునీల్, మధు, చిట్టి, నారాయణ, తదితరులున్నారు.

సింగిల్ విండో చైర్మన్ పరామర్శ

రామడుగు(చొప్పదండి) జనవరి 20: రామడుగు మండలం గుండి గ్రామంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ మానుపాటి బాలయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా, శనివారం ఆయన కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సింగిల్‌విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ కిష్టారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జితేందర్ రెడ్డి, గుండి సర్పంచ్ మానస-ప్రవీణ్ ఉన్నారు.

అల్ఫోర్స్ విద్యా సంస్థలో ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

కమాన్‌చౌరస్తా, జనవరి 20: వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్ట్స్ మైదానంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో రామనామ జపం, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిహారం వెంటనే చెల్లించాలని ధర్నా

శంకరపట్నం, జనవరి 20: ఎన్‌హెచ్-563 రోడ్డు నిర్మాణంలో భాగంగా మొలంగూర్ శివారులోని 715 సర్వే నంబర్‌లో ఓపెన్ ప్లాట్లు కోల్పోతున్న పలువురు శనివారం నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారిపై ధర్నా చేశారు. తాము కోల్పోయే విలువైన ప్లాట్లకు ప్రభుత్వం చెల్లించే అరకొర పరిహారానికి కూడా కాళ్లరిగేలా తిరుగుతున్నామని గోడు వెళ్లబోసుకున్నారు. తమకు వెంటనే పరిహారం చెల్లించి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గట్టు శ్రీనివాస్, బుర్ర సతీశ్, చింతల సదయ్య, పల్లె స్వరూప, వెంగల లక్ష్మి, కళాలి మహిపాల్‌రెడ్డి, శ్రీరంగం, వెంకటలక్ష్మి ఉన్నారు.

పొన్నం రవిచంద్రకు డాక్టరేట్

పొన్నం రవిచంద్ర

కమాన్‌చౌరస్తా, జనవరి 20